# నేడే పోలింగ్



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పోలింగ్ సామగ్రిని సిద్ధం చేసుకుంటున్న అధికారులు

- వరంగల్ జిల్లా ఓటర్లు 7,56,608 మంది
- హనుమకొండ జిల్లా ఓటర్లు 5,08,347
- మొత్తం ఐదు నియోజకవర్గాల్లో 1,275 పోలింగ్ కేంద్రాలు
- బరిలో 102 మంది అభ్యర్థులు
- విధుల్లో 6,161 మంది అధికారులు
- ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట భద్రత
- రెండు జిల్లాల ఎన్నికల అధికారులు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్

వరంగల్, నవంబర్ 29(నమస్తేతెలంగాణ) : శాసనసభ ఎన్నికల్లో కీలకఘట్టమైన పోలింగ్ గురువారం జరుగనుంది. ఈ నేపథ్యంలో పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ నిర్వహణ కోసం ప్రతి కేంద్రంలో ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లాలో నర్సంపేట, వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలు ఉన్నాయి. వీటి పరిధిలో 7,56,608 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 3,72,173, మహిళలు 3,84,076, ఇతరులు 359 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం ఓటర్లలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నారు. మూడు నియోజకవర్గాల్లో 791 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో నర్సంపేటలో 283, వరంగల్‌తూర్పులో 230, వర్ధన్నపేటలో 278 ఉన్నట్లు అధికారులు తెలిపారు. నర్సంపేటలో 167, తూర్పులో 89, వర్ధన్నపేటలో 145 లొకేషన్లలో కేంద్రాలు పనిచేస్తాయని చెప్పారు. 161 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా అధికారులు గుర్తించారు. అన్ని లొకేషన్లలో లైవ్ వెబ్ కాస్టింగ్‌తో పాటు భారీ పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఆయా నియోజకవర్గంలో సెక్టార్లు, రూట్లు గుర్తించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన తాగునీరు, టాయిలెట్, ఇతర వసతులు కల్పించారు. దివ్యాంగుల కోసం ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశారు. వీరికి సహాయార్థం 800 మంది విద్యార్థుల సేవలను వినియోగించుకుంటున్నట్లు ప్రకటించారు.

## రెండింటిలో రెండో ఈవీఎం..

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 59 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. అత్యధికంగా తూర్పు నుంచి 29 మంది, నర్సంపేట నుంచి 16, వర్ధన్నపేట నుంచి 14 మంది రంగంలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అభ్యర్థులు ఎక్కువ మంది పోటీలో ఉండడం వల్ల తూర్పు, నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండో ఈవీఎంను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూడు నియోజకవర్గాల్లో 3,851 మంది అధికారులు, సిబ్బందిని నియమించారు. వీరిలో ప్రిసైడింగ్ అధికారులు 963, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు 959, ఇతర ప్రిసైడింగ్ అధికారులు 1,929 మంది ఉన్నారు. వీరికి 1629 బ్యాలెట్ యూనిట్లు, 987 కంట్రోల్ యూనిట్లు, 1107 వీవీప్యాట్లను కేటాయించారు. వీటితో పోలింగ్ అధికారులు, సిబ్బంది బస్సులు, కార్ల ద్వారా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో మహిళల ద్వారా నిర్వహించే మహిళా పోలింగ్ కేంద్రాలు నియోజకవర్గానికి ఐదేసి చొప్పున 15, నియోజకవర్గానికి ఒకటి లెక్కన 3 దివ్యాంగుల పోలింగ్ కేంద్రాలు, నియోజకవర్గానికి ఐదేసి చొప్పున 15 మోడల్ పోలింగ్ కేంద్రాలు, నియోజకవర్గానికి ఒకటి లెక్కన 3 యువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ 36 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## పోలింగ్‌కు సకల ఏర్పాట్లు..

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం పోలీసు భద్రత నడుమ వాహనాల్లో ఈవీఎంలను సెక్టోరల్, పోలింగ్ అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. ఓటర్లందరూ తప్పనిసరిగా పోలింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. ఓటు ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

## హనుమకొండ జిల్లాలో..

హనుమకొండ : జిల్లాలోని పోలింగ్ స్టేషన్ల ఆధారంగా ఈవీఎంలను సమకూర్చారు. మొత్తం ఎన్నికల ప్రక్రియకు అవసరమయ్యే సామగ్రిని సిద్ధం చేశారు. సామగ్రిని పంపిణీ చేసేందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో 48 మంది సెక్టోరల్ అధికారులను నియమించారు. ఓటింగ్ శాతం పెంచడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు, వృద్ధులకు రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి కేంద్రం వద్ద వీల్‌చైర్‌ను అందుబాటులో ఉంచారు. ఒక్కొక్క నియోజకవర్గానికి మహిళల కోసం ఐదు, పీడబ్ల్యూడీ వారికి ఒకటి, మాడల్ పోలింగ్ స్టేషన్లు ఐదు, యువత కోసం ఒకటి చొప్పున ఏర్పాటు చేశారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ యార్డులో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పరకాల, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 5,08,347 మంది ఓటర్లు ఉన్నారు.

## జిల్లాలో 484 పోలింగ్ కేంద్రాలు..

హనుమకొండ జిల్లాలో 484 పోలింగ్ కేంద్రాలున్నాయి. పరకాల నియోజకవర్గంలో 155 పోలింగ్ లొకేషన్లలో 239 పోలింగ్ స్టేషన్లు, వరంగల్ పశ్చిమలో 244 పోలింగ్ కేంద్రాలతో పాటు ఒక అగ్జిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పరకాల పట్టణ పరిధిలో 56, గ్రామీణ ప్రాంతంలో 183, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 245 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. పరకాల నియోజకవర్గంలో 44, పశ్చిమ నియోజకవర్గంలో 61 పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి వెబ్‌కాస్టింగ్ చేస్తున్నారు. పరకాల నియోజకవర్గం నుంచి 28 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, ఇక్కడ రెండు బ్యాలెట్ యూనిట్లు, పశ్చిమలో 15 మంది బరిలో ఉండగా ఒక బ్యాలెట్ యూనిట్‌ను వినియోగిస్తున్నారు.

## విధుల్లో 2300 మంది..

రెండు నియోజక వర్గాలలో 2300 మంది ఉద్యోగులు విధుల్లో పాల్గొంటున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సహాయకులను నియమించారు. మరో 20 శాతం మందిని రిజర్వ్‌గా నియమించారు. జిల్లాలో 10 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకించి మహిళలకు కేటాయించారు. పరకాల నియోజకవర్గంలో దామెర జడ్పీహెచ్‌ఎస్ 118 పోలింగ్ స్టేషన్, జడ్పీహెచ్‌ఎస్ ధర్మారంలోని 166 పీఎస్, సంగెంలోని మండల పరిషత్ స్కూల్‌లో 214 పీఎస్, ఆత్మకూరు జూనియర్ కళాశాలోని 104 పీఎస్, పరకాలలోని ఎంపీయూపీఎస్ 50 పీఎస్‌లు ఉన్నాయి. దివ్యాంగులకు రాయపర్తి ఎంపీపీఎస్‌లోని 240 పీఎస్‌ను కేటాయించారు. మాడల్ పోలింగ్ స్టేషన్లుగా జడ్పీహెచ్‌ఎస్ గీసుకొండ 160 పీఎస్, సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 27 పీఎస్, ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 105 పీఎస్, మాదారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లోని 36 పీఎస్‌లను ఏర్పాటు చేశారు. యువతకు ప్రత్యేకంగా ఊరుగొండ జడ్పీహెచ్‌ఎస్ 110 పోలింగ్ స్టేషన్ కేటాయించారు. పశ్చిమ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డేపల్లిలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో 180 పోలింగ్ స్టేషన్, హనుమకొండ గోపాల్‌పుర్ రోడ్డులోని బేబీ సైనిక్ హైస్కూల్‌లో ఒకటో పోలింగ్ స్టేషన్, సెయింట్ జోసఫ్ హైస్కూల్‌లోని 28 పీఎస్, పట్టణ ప్రకృతి వనంలోని 189 పీఎస్, సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లోని 228 పీఎస్‌లను ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ఫాతిమానగర్‌లోని బిషప్ బెరెట్టా హైస్కూల్‌లో 175వ పోలింగ్ స్టేషన్‌ను కేటాయించారు. మాడల్ పోలింగ్ కేంద్రాలుగా ఫాతిమానగర్‌లోని సెయింట్ గ్యాబ్రియల్స్‌లోని 138 పీఎస్‌ను, సోమిడి ప్రభుత్వ హైస్కూల్‌లోని 167 పీఎస్‌ను, జులైవాడలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లోని 116 పీఎస్‌ను, కేయూ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని 6పీఎస్‌ను, హనుమకొండ యాదవ నగర్‌లోని ప్రోగ్రెస్ హైస్కూల్‌లోని 68 పీఎస్‌లను ఏర్పాటు చేశారు. యువత కోసం కాజీపేటలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లోని 156 పోలింగ్ సెంటర్‌ను కేటాయించారు.

### నియోజకవర్గాల వారీగా ఓటర్లు

| నియోజక వర్గం | పురుషులు | మహిళలు | థర్డ్‌జెండర్ | మొత్తం | సర్వీస్ ఓటర్లు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| పరకాల | 108280 | 113154 | 02 | 221436 | 154 | 221590 |
| వరంగల్ పశ్చిమ | 141666 | 145009 | 13 | 286688 | 69 | 286757 |
| మొత్తం | 249946 | 258163 | 15 | 508124 | 223 | 508347 |



పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం చేసిన ఈవీఎంలు

## ధరణి రద్దయితే రైతు బతుకు ఆగమే

**- మిట్టపల్లి రవీందర్ రైతు, సోమిడి**

హనుమకొండ : ధరణి రద్దైతే ఇక రైతు బతుకు అగమవ్వడం ఖాయం. మళ్లా పూర్వపు రోజులు వచ్చి రాజులుగా ఉన్న రైతన్నలకు మళ్లీ ఇబ్బందులు తప్పవు. గెట్ల పంచాయితీయులు మొదలై అధికారులు, కార్యాలయాలు, కోర్టుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. ఇప్పటికే కొందరు భూములపై కోర్టులో కేసులు ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. భూమి రికార్డుల వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారుతుంది. మళ్లీ దళారులు ప్రవేశించి రైతులను ఆగం చేస్తారు. అంతేకాక ధరణి రద్దు అయితే వెంటనే రైతు బందుకు రాంరాం చెప్తారు. అలాగే భూముల లెక్కలు కూడా అందుబాటులో లేకుండా పోతాయి. ధరణితోనే వ్యవసాయం అంతా గాడిలో పడ్డది. కాంగ్రెస్ నాయకులు ధరణి వల్ల ఇబ్బందులు వస్తున్నాయి.. రైతులకు ఏమి న్యాయం జరుగలేదు.. అని ధరణి పోర్టల్‌పై అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. కానీ ధరణి ఫోర్టల్ ఎంత మంచిగా పనికి వస్తుంది వారికి తెలియదు. ఏ మాటకు ఆ మాట చెప్పాలి. ధరణి వచ్చినంకనే రైతులు సమయం ఆదా అవుతున్నది. జేబులోని డబ్బులు జేబులోనే ఉంటున్నాయి. సంతోషంగా బతుకుతున్న రైతులపై కాంగ్రెస్ వాళ్లకు కండ్లు కుడుతున్నాయి. అందుకే మూడు గంటల కరెంటు, ధరణి రద్దు చేస్తామని ప్రచారం చేయడం సిగ్గుగా ఉంది. దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడుతారు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565